01ATP10F_01ATP10F.qxd 11-04-2026 AM 12:31 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 11 ఏప్రిల్ 2026 పేజీలు : 04

# ఉపాధిహామీ పథకం కోసం మూడు రోజుల పాదయాత్ర ప్రారంభం

- పాద యాత్ర చేపట్టిన సిపిఐ నేతలు కె.రామకృష్ణ, ఈశ్వరయ్య ఇతర నేతలు
- పాదయాత్రకు మద్దతుగా పాల్గొన్న వైఎస్.షర్మిల






విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ , సమావేశంలో మాట్లాడుతున్న బికెఎంయు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్‌సింగ్ గోరియా

**అనంతపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త బ్యూరో**

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలని ఎన్డీయే ప్రభుత్వం మార్పులతో చేస్తున్న ఈ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నేతలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో శుక్రవారం పాదయాత్రకు దిగారు. సామాన్య కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నాయకుల వరకు ఎర్ర జెండాలు పట్టుకుని ఈ పాదయాత్రలో ముందుకు సాగారు. అనంతపురం శివారులోని సమతగ్రామం వద్ద కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ స్తూపం వద్ద నుంచి పాదయాత్రను ప్రారంభించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పాదయాత్రను లాంఛనంగా ప్రారంభించగా పాదయాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్ర, బికెఎంయు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్‌సింగ్ గోరియా, ముప్పాల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, రావుల వెంకటయ్య, పెద్ద వడుగూరు సూర్యనారాయణరెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు జెల్లీ విల్సన్ కోటేశ్వర్‌రావు, ఆవుల శేఖర్, సిపిఐ జిల్లా నేతలు జాఫర్, నారాయణస్వామి, వేమయ్య యాదవ్, మల్లికార్జున తదితరులు పెద్ద ఎత్తున రాష్ట్రస్థాయి, రాయలసీమ స్థాయి, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు షర్మిల, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు శంకర్ తదితరులు మద్దతుగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో సమతా గ్రామం వద్ద ప్రారంభమై సంజీవపురం మీదుగా కాటమయ్య కొండవద్దకు చేరుకుంది. శని, ఆదివారాలు కూడా సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించి నార్పల మండలం బండ్లపల్లి వద్దకు చేరుకోనుంది. ఈ పాదయాత్రలో ఆయా గ్రామాల ప్రజలు, వివిధ కార్మిక సంఘాల నాయకులు వివిధ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. పాదయాత్రలో కీలు గుర్రాల నృత్యాలు తప్పెట్లు, ఆకర్షణగా నిలిచాయి. మహిళలు ఎర్రదుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, కార్పోరేట్లకు ఊడిగం చేసేందుకు యత్నిస్తున్నారని, కూలీలు చీప్‌గా కార్పోరేట్లకు దొరికేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాత్మాగాంధీ జాతీయ మిగతా 3 లో...

# ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి- ఎమ్మెల్యే



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

**పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల ఫిర్యాదులు పునరావతం కాకుండా ప్రజలను మళ్లీమళ్లీ కార్యాలయం చుట్టూ తిప్పుకోరాదని అధికారులకు సూచించారు. అర్జీదారులు ఇచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ ప్రజలతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటి కోసం కూటమి ప్రభుత్వం రెవిన్యూ క్లినిక్ లు, రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసి మీ భూమి మీ హక్కు అనే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. అలాగే గ్రామాల్లో త్రాగునీటి సమస్య, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలకు త్రాగునీటి సరఫరాను అందించాలని అధికారులకు సూచించారు. మండల తహశిసిల్దార్ కార్యాలయాల్లో సోమవారం గ్రీవెన్స్ ఏర్పాటు చేశారని, ప్రతి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ఈ సమస్యలకు తగిన పరిష్కారం చూపే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామాల్లో విద్యుత్, రెవిన్యూ ,ఆర్డబ్ల్యూఎస్, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంచాయతీ సెక్రెటరీలు, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికారులు నియోజకవర్గ ప్రజలు, కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు అంతేనా సిపిఎం నాయకుడు పాల్గొన్నారు.

# రాయలసీమకు అసలైన ద్రోహి జగన్ రెడ్డే

- డైవర్షన్ కోసమే రౌండ్ టేబుల్ సమావేశాలు - టిడిపి జిల్లా నేతలు అంబికా లక్ష్మీనారాయణ, శ్రీధర్ చౌదరి ధ్వజం



మాట్లాడుతున్న అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, శ్రీధర్‌చౌదరి

**అనంతపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త బ్యూరో**

రాయలసీమలోని 102 నీటి ప్రాజెక్టులకు రద్దు చేసి సీమ బిడ్డ అని చెప్పుకునే జగన్‌రెడ్డి సీమరైతుల పట్ల క్షమించారని ద్రోహం చేశాడు అని, ఇప్పుడు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు డైవర్షన్ కోసం ఈ రోజు రౌండ్ టేబల్ సమావేశం పెట్టి కూటమి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారు అని అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, టిడిపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జి.శ్రీధర్‌చౌదరి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, టిడిపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరీలు సంయుక్తంగా ఎంపీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ గౌస్ మొద్దీన్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణకుమార్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి తాజుద్దీన్‌లతో కలిసి ఘాటుగా వైసీపీ నాయకులకు బదులిచ్చారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాయలసీమకు జగన్ రెడ్డి ద్రోహం చేస్తే..తెలుగుదేశం ప్రభుత్వం న్యాయం చేసింది. అందుకు సాక్ష్యం నేడు రాయలసీమలోని అన్నీ జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే అందుకు నిదర్శనమన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై అనంతపురంలో మిగతా 3 లో...

## భవిష్యత్ తరాల కోసం

# నీటి హక్కులను కాపాడుకుందాం

- సాగునీటి ప్రాజెక్టులకు పునాది రాళ్లకే చంద్రబాబు పరిమితం
- వైఎస్ రాజశేఖరరెడ్డి చొరవతోనే రాయలసీమకు కృష్ణా జలాలు
- రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు-సమాలోచన సదస్సులో వైసీపీ నేతలు





సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత , సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి





సమావేశానికి హాజరైన నాయకులు

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 10.ప్రభాతవార్త**

కరువు నిలయమైన రాయలసీమ కు ఎందరో మహనీయులు కష్టపడి సాధించింది నీటి వనరుల మనుగడకు కూటమి ప్రభుత్వంలో ముప్పు ఏర్పడిందని భవిష్యత్ తరాల కోసం చట్టబద్ధంగా రావాల్సిన నీటి హక్కులను కాపాడుకుందామని మాజీ మంత్రి కాకని గోవర్ధన్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు-సమాలోచన పేరుతో అనంతపురంలోని గుత్తిరోడ్డులో ఉన్న కేటీఆర్ ఫంక్షన్ హాల్‌లో వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వ్యవసాయశాఖ మంత్రి, నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, ప్రోగ్రామ్ కన్వీనర్ సాకే శైలజానాథ్, వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్త లు తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమపై చంద్రబాబుకు ఎందుకంత చులకన అని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను అర్థాంతరంగా నిలిపివేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటల మేరకే ఈ ప్రాజెక్టు పనులు ఆపేశారన్న వ్యాఖ్యలపై చంద్రబాబు ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సీమలోని ఇతర ప్రాజెక్టులకు ఇన్సూరెన్స్‌లా పనిచేస్తుందని పేర్కొన్నారు. చంద్రబాబు మిషన్ అంటే అందులో కమీషన్ ఉంటుందని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పని ఎక్కువ ప్రచారం తక్కువని, కానీ చంద్రబాబుకు పని తక్కువ ప్రచారం ఎక్కువ అని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు అమరావతి అనేది బంగారు బాతులా మారిపోయిందన్నారు. గతంలో నీరు చెట్టు పేరుతో నిధులు దోచుకున్నారని, ఇప్పుడు కూడా నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో మరోసారి దోపిడీకి సిద్ధమయ్యారన్నారు. రైతులు, వ్యవసాయం గురించి ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. చంద్రబాబు మెడలు వంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయించుకుందామన్నారు. వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధికి కీలకమైన రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలని, సీమ ప్రజల ప్రయోజనాల కోసం పోరుబాటను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. రాయలసీమపై ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. హంద్రీనీవా పనులకు చంద్రబాబు శంకుస్థాపనలు చేయడం మినహా చేసిందేమీ లేదన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 2004లో ముఖ్యమంత్రి అయ్యాక పనులు పరుగుపెట్టాయని, ఈ క్రమంలోనే 2012 నుంచి కృష్ణా జలాలు అనంతపురం జిల్లాకు వచ్చాయని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కులకు పెంచుతూ జీవో జారీ చేసి టెండర్లు కూడా పూర్తి చేశారన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక మరోసారి హంద్రీనీవాను కుదించి అన్యాయం చేశారన్నారు. హంద్రీనీవా ద్వారా 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉందన్నారు. కానీ ఒక్క ఎకరా ఆయకట్టుకు అందించడం లేదని మిగతా 3 లో...

# నిఘాపై దగాదే పైచేయి

- ఒక్కరంటే ఒక్కరే..తనిఖీలు అంతంతే..!
- పక్కాగా పక్కదారి పడుతున్న సిలిండర్లు
- ప్రకటనలకే పరిమితమైన అధికారులు
- వినియోగదారుల అవస్థలు వర్ణనాతీతం





వెంకటాంపల్లి వద్ద అధికారులు స్వాధీనం చేసుకున్న అక్రమ సిలిండర్లు , తాడిపత్రి మండలంలో పట్టుపడిన 133 గృహ, వాణిజ్య సిలిండర్లు

**తాడిపత్రి, ఏప్రెల్ 10, ప్రభాతవార్త:**

‘ఆడబిడ్డల మీద అభిమానంతో దీపం పథకం ద్వారా గ్యాస్ పంపిణీ మేమే ప్రారంభించాం. ఆదాయం వదులుకొని ఉచితంగా మూడు సిలిండర్లిచ్చే ఈ పవిత్రమైన ఈ కార్యక్రమాన్ని ప్రస్తుతం చేపడుతున్నాం. గ్యాస్ పంపిణీ చేసే





పెద్దపేట-యాడికి మధ్యలో పక్కదారి పడుతున్న సిలిండర్లు , యాడికిలో సిలిండర్ల కోసం వినియోగదారుల పాట్లు

బాయ్స్‌కు విజ్ఞప్తి చేస్తున్నా మీరు కమీషన్లు తీసుకొని ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొని రావద్దు.’ సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల యాడికి ప్రజావేదికలో చెప్పిన మాటలివి. అయితే గ్యాస్ సరఫరా సిబ్బందికి ముఖ్యమంత్రి చెప్పిన మాటలు కూడా చెవికెక్కలేదు. తమ పని తాము కానిస్తూ కాసులకు కక్కుర్తి పడి అసలైన వినియోగదారులకు అందాల్సిన గ్యాస్‌ను పక్కదారి పట్టిస్తున్నారు. గ్యాస్ పంపిణీ విషయంలో తాడిపత్రి నియోజకవర్గంలో 70 శాతం సంతృప్త స్థాయి ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితి చూస్తే మరింత అధ్వాహ్నంగా ఉన్నట్లు అనిపిస్తోంది. పాశ్చాత్య దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని సాకుగా చూపి కొందరు ఏజెన్సీ నిర్వహకులు గ్యాస్ సిలిండర్లకు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. దీంతో వినియోగదారులు తమకు రావాల్సిన సిలిండర్ల కోసం పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. ప్రజలు ఇంత దోపిడీకి గురవుతున్నా ఒత్తిళ్ల ప్రాబల్యమో.. మామూళ్ల సౌలభ్యమో గాని సంబంధిత అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు.

**:నిఘా నిద్ర..దగా ముద్ర..!**

ఎల్‌పీజీ సిలిండర్ల పంపిణీపై పర్యవేక్షణాధికారం ఉన్న పౌర సరఫరాల శాఖ సిబ్బందికొరతతో కొట్టుమిట్టాడుతోంది. తాడిపత్రి, యాడికి మండలాలకు ఒక్కరేపౌరసరఫరాల డిప్యూటీతహసీల్దార్ ఉండటంతోపర్యవేక్షణ పట్టుతప్పుతోంది. దీంతో సిలిండర్ల పంపిణీపై నిఘా కొరవడి దగా రాజ్యమేలుతోంది. తమకు న్యాయంగారావాల్సిన ఒకసిలిండరుకోసం సామాన్యులు ఆపసోపాలు పడుతుంటే..దళారుల వద్ద అక్రమంగా దాచుకున్న వందల కొద్ది సిలిండర్లు బయటపడుతున్నాయంటే నిఘా ఏస్థాయిలోపనిచేస్తోందో ఇట్టే అర్థమవుతోంది. పంపిణీ కేంద్రాల వద్ద మండే ఎండను కూడా లెక్కచేయకుండా గంటల కొద్ది సామాన్యులు వేచి చూస్తుంటే వాహనాల్లో వచ్చే సిలిండర్లను సిబ్బంది మధ్యలోనే పక్కదారి పట్టిస్తుండటం గమనార్హం. తాడిపత్రి మండలం వెంకటాంపల్లి గ్రామ పరిసర ప్రాంతంలో అక్రమంగా దాచినవి ఏకంగా 133 గృహ, వాణిజ్య సిలిండర్లు పోలీసుల కంటపడటం నిఘా వైఫల్యానికి నిదర్శనమని చెప్పవచ్చు. యాడికి-పెద్దపేట మధ్య మార్గంలోనే భారత్ గ్యాస్ డెలివరీ బాయ్స్ సిలిండర్లను అడ్డదారిలో అమ్మేసుకుంటున్నా అడిగే అధికారులే కరవయ్యారు. ఇక ఇండేన్ గ్యాస్ పంపిణీ పరిస్థితి అయితే ప్రత్యేకంగా చెప్పక్కరలేదని వినియోగదారులు వాపోతున్నారు. గోదాము వద్దకు పోతే ఆటోల్లో పల్లెలకు పంపుతున్నామంటారు..ఆటోల వద్దకు పోతే మీకు రాలేదు..గోదాము వద్దకు వెళ్లండి అంటూ వినియోగదారుల సహనాన్ని పరీక్షిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

**:రూ.980లు-రూ.1,500లు-రూ.2,500లు**

ప్రభుత్వం వినియోగదారులకు రూ. 980 లకు సరఫరా చేసే గృహ సిలిండరును డెలివరీ బాయ్స్ అడ్డదారిలో దళారులకు రూ.1,500 లకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వాటిని దళారులు బ్లాక్ మార్కెట్‌లో రూ.2,500 లకు విక్రయిస్తున్నట్లువిమర్శలున్నాయి. గృహ సిలిండర్లను ఏజెన్సీ నిర్వహకులు గాని, డెలివరీ బాయ్స్‌గాని పక్కదారి పట్టించకపోతే బ్లాక్ మార్కెట్ విక్రయాలకు, వాణిజ్య సిలిండర్లలో బదిలీకి ఎలా సాధ్యమని, అలాంటి వారిపై చర్యలకు అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దళారులు, ఏజెన్సీ నిర్వహకులు, డెలివరీ బాయ్స్ కుమ్మక్కై వినియోగదారుల అవసరాలను తమకు అవకాశాలుగా మలచుకుంటున్నా పౌరసరఫరాల శాఖ చోద్యం చూస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సిలిండర్లు బుక్ చేసుకున్నాక వచ్చే నిర్ధారణ సమాచారాన్ని చూపించినా డెలివరీ బాయ్స్ సిలిండరు ఇవ్వడం లేదని, చివరికి ఓటీపీ చెప్పించుకున్నాక కూడా మీకు రాలేదని బుకాయిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

**:ఓటీపీ చెప్పించుకొని రాలేదన్నారు -రంగస్వామి, కమలపాడు,**



నేను మార్చి 13న సిలిండరు బుక్ చేసుకుంటే 29న ఓటీపీతో సహా సంక్షిప్త సమాచారం అందింది. అప్పటి నుంచి 10 రోజులుగా పంపిణీ కేంద్రం చుట్టూ తిరిగినా ఇవ్వలేదు. ఫోన్ చేసి అడిగితే స్పందన లేదు. గురువారం డెలివరీ బాయ్ వద్దకు వెళితే ఓటీపీ చెప్పించుకొని నావద్ద రాలేదు, మరో బాయ్ వద్ద విచారించమని చెప్పాడు. అక్కడికి వెళితే మీది పల్లెనా..? మీది ఓటీపీ రాలేదని చెప్పడంతో మీ బాగోతం విలేకరులకు చెబుతామని నాతో పాటు మరి కొంత మంది ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో మొదట ఓటీపీ చెప్పించుకున్నవారందరికీ సిలిండర్లు ఇచ్చి పంపారు.

**:ఇండేన్ పంపిణీ సిబ్బంది అక్రమాలు అన్నీ ఇన్నీ కావు..-బాలు, కోనుప్పలపాడు.**



సిబ్బందికి బాగా తెలిసిన వారికి ఓటీపీలతో పనిలేకుండా సిలిండర్లు ఇచ్చిపంపుతున్నారు. పలుకుబడి ఉన్నవారికైతే బుక్ చేసుకోకున్నా ఇచ్చి పంపుతున్నారు. సామాన్యులకు మాత్రం చుక్కలు చూపిస్తున్నారు. గోదాము వద్దకు వచ్చి సిలిండరు అడిగితే ఆటోల్లో డోరు డెలివరీకి పంపామంటున్నారు. ఆటోల వద్దకు వెళ్లి అడిగితే మీకు రాలేదు, గోదాము వద్దకు వెళ్లమంటున్నారు. అక్కడ రాక..ఇక్కడ రాక మాకు అందాల్సిన సిలిండర్లు ఎక్కడికి పోయినట్లు. వినియోగదారులు ఇంత అవస్థ పడుతుంటే అధికారులకు చీమ కుట్టినట్లైనా లేదు.

# వైసీపీ హయాంలో మావిగన్ గుర్తు రాలేదా?

- అప్పుడు మూడు రాజధానులు అని ఇప్పుడు మాట మార్చారేంటి?
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ధ్వజం



**అనంతపురం, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త బ్యూరో)**

గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులని చెప్పి ఇప్పుడేదో మావిగని అంటున్నారని , అప్పుడు గుడ్డి గుర్రానికి పండ్లు కెమెరా అంటూ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ చీఫ్ వైయస్ షర్మిల ధ్వజమెత్తారు.. రాష్ట్ర రాజధాని అమరావతి స్థానంలో మావిగన్ అంటూ కొత్త ప్రతిపాదన ను వైసిపి ప్రతిపాదనలు తీసుకురావడాన్ని వైయస్ షర్మిల తప్పు పట్టారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా శుక్రవారం సాయంత్రం వైయస్ షర్మిల పాల్గొని మద్దతు ప్రకటించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, ఇతర నాయకులు కార్యకర్తలుతో కలిసి కొద్దిసేపు పాదయాత్రలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వైయస్ షర్మిల ప్రత్యేకంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పై ఆరోపణ చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమరావతి బదులు మావిగన్ పెట్టుకున్నట్లే పులివెందుల కు ఎంపీ అవినాష్ రెడ్డి కూడా అవి గన్ పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఇప్పుడు ఎందుకు కన్నీళ్లు పెట్టుకున్నారో నాకు అర్థం కావడం లేదని, అసెంబ్లీ సాక్షిగా మా మా అమ్మ విజయమ్మ కన్నీరు పెట్టుకునే విధంగా గతంలో బొత్స సత్యనారాయణ వ్యవహరించారని ఆమె ఆరోపించారు..

## స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల్లో మెరిసిన బుటారి ప్రీతి

**జీఎస్టీ తనిఖీ అధికారిగా ఎంపికై, పట్టుదలకు నిదర్శనం**

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



జీఎస్టీ తనిఖీ అధికారిగా ఉద్యోగం సాధించిన బుటారి ప్రీతి

కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం 2025లో నిర్వహించిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సమగ్ర పట్టభద్ర స్థాయి పోటీ పరీక్షల్లో కళ్యాణదుర్గం మండలం ముద్దినాయ నపల్లి గ్రామానికి చెందిన బుటారి ప్రీతి ప్రతిభ కనబరిచి, కేంద్ర రెవెన్యూ శాఖలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) తనిఖీ అధికారిగా ఎంపికై అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఈ పరీక్షలకు దేశవ్యాప్తంగా సుమారు 13.5 లక్షల మంది అభ్యర్థులు పోటీ పడగా, ప్రీతి మొదటి ప్రయత్నంలోనే 2,150వ ర్యాంకు సాధించడం విశేషం. ఇంటి వద్దనే ఒక సంవత్సరం పాటు క్రమశిక్షణతో, పట్టుదలతో సాధన చేసి ఈ విజయాన్ని అందుకుంది. ఇష్టపడి కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధ్యమేనని ఆమె నిరూపించింది. ప్రీతి తండ్రి బుటారి వెంకటేశులు ఉపాధ్యాయులు కాగా, తల్లి శిరీష గృహిణి. తండ్రి ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల సహకారం తన విజయానికి ప్రధాన కారణమని ప్రీతి తెలిపింది. విద్యార్హతల పరంగా ప్రీతి ఇంటర్‌లో బయాలజీ గ్రూప్‌లో చదివి, అనంతరం కడప ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో దంత శస్త్ర వైద్య పట్టా (బీడీఎస్) పూర్తి చేసింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుని పోటీ పరీక్షలకు సిద్ధమైంది. ఇదే కుటుంబంలో ఆమె తమ్ముడు బుటారి తరుణ్ సాయి కూడా 2022లో వైద్య ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి ఉచిత సీటుతో ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందాడు. తమ్ముడి విజయాన్ని స్ఫూర్తిగా తీసుకున్న ప్రీతి, ఇంటి వద్దే సిద్ధమై ఈ స్థాయికి చేరడం ప్రత్యేకంగా నిలిచింది. కృషి, సంకల్పం, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని ప్రీతి విజయగాథ స్పష్టం చేస్తోంది. ఆమె సాధించిన విజయంపై కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## మాజీ సీఎం జగన్ ని కలిసిన జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీ

కనేకల్లు ఏప్రిల్ 10ప్రభాత వార్త



మాజీ సీఎంని కలిసిన ఆదిగానీపల్లి వంశీ

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కనేకల్లు ఆదిగానపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెహాళ్ వంశి తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశామని తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెహాళ్ వంశీ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చూడగానే ఎంతో ఆప్యాయంగా పలకరించాడు అన్నారు. వైసీపీ రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆరోగ్య క్షేమాలు అడిగి కనుక్కున్నారు. రాబోయే ఎన్నికల్లో మన పార్టీ విజయం తథ్యమని ప్రతి ఒక కార్యకర్త పట్టుదలతో పని చేయాలని సూచించారు అన్నారు.ఎంతో ఆప్యాయంగా పలకరించడంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ అవకాశం నాకు కల్పించిన వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అచ్చంపల్లి గ్రామంలో ట్యాంకర్ల ద్వారా ప్రతి ఇంటికి నీటి సరఫరా

కంబదూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



ఫోటో రైట్ అప్: 1. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

**వార్త ప్రభావం**

పల్లెల్లో మంచి నీటి ఎద్దడి" అనే శీర్షిక ఈనెల 8న వార్త తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైంది. వార్త కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. కంబదూరు మండలం అచ్చంపల్లి, గ్రామంలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను గమనించిన అధికారులు, స్థానిక మాజీ సర్పంచ్ కోకా ముత్యాల దృష్టికి తీసుకెళ్లారు.దీంతో శుక్రవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు అచ్చంపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు. వేసవికాలం ముగిసే వరకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కొనసాగిస్తామని మాజీ సర్పంచ్ కోక ముత్యాలమ్మ కుమారుడు రమేష్ తెలిపారు. అదేవిధంగా చెన్నంపల్లి గ్రామంలో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నూతన బోరు త్రవ్వించారు. దీంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యపై వచ్చిన కథనానికి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భూగర్భ జలాలను పెంచడానికి జల దార జల హారతి ఇరిగేషన్ ఏఈ భార్గవ్

అమరాపురం ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఇరిగేషన్ ఏఈ దృశ్యం

మండల పరిధిలోని హాలుకూరు, మద్దన కుంట, అమరాపురం గ్రామపంచాయతీలలో శుక్రవారం వారం జలధార, జల హారతి కార్యక్రమంపై ఇరిగేషన్ ఏఈ భార్గవ్ ఆధ్వర్యంలో గ్రామసభల నునిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భూగర్భ జలాలను పెంపొందించడానికి ప్రభుత్వం జల ధార జల హారతి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా అడుగంటిన భూగర్భ జలాలను పెంపొందించడానికి ఫారం ఫండ్ నీటి కుంటలు తదితర కార్యక్రమాల ద్వారా నిధులను మంజూరు చేసి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయనపేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలలో కూడా పనుల గుర్తించి ప్రతిపాదనలను తయారు చేయడానికి స్థానిక చెరువు నీటి సంఘం మరియు రైతుల ద్వారా వివరాలను సేకరిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా నీటిని ఒడిసి పట్టి నీటి గుంతలను ఏర్పాటు చేస్తే భూగర్భ జలం పెరిగి తాగునీటికి సాగునీటికి అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీవో శివన్న మాట్లాడుతూ ఉపాధి హామీకి అనుసంధానం చేసి రాబోవు వంద రోజుల్లో, ఏ ఏ పనులు అయితే గుర్తించి మంజూరుకు జిల్లా ఉన్నతాధికారులకు పంపితే తక్షణమే మంజూరుచేయడం జరుగుతుందని తర్వాత 80 రోజుల్లో పనులు పూర్తి చేసి భూగర్భ జలం పెంపునకు కృషి చేయాలని ఆయన కోరారు. వర్షపు ప్రతి నీటి బొట్టు భూగర్భజలం పెరగడానికి కృషి చేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాలుకూరు పంచాయతీ కార్యదర్శి గౌరమ్మ, అమరాపురం పంచాయతీ కార్యదర్శి యోగానంద మద్దనకుంట పంచాయతీ కార్యదర్శి ఈరన్న, ఫీల్డ్ అసిస్టెంట్లు ఓంకార్ ,రంగారెడ్డి, రవికుమార్ చెరువు సంఘం అధ్యక్షులు శివరామప్ప, చెరువు సంఘం ఉపాధ్యక్షులు మరియు స్థానిక నాయకులు మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, టిడిపి పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, హాలుకూరు పంచాయతీ టీడీపీ కన్వీనర్ ఆనంద్, మాజీ డీలర్ శ్రీనివాస్, జయరామప్ప, యువ నాయకుడు వివేక్ డీలర్ హిమంత రాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు హాలుకూరు నాగరాజు, రఘు,సిబ్బంది స్థానిక రైతులు గ్రామసభలో పాల్గొన్నారు.

## పిల్లపల్లిలో పోషణ పక్వాడ కార్యక్రమం పై అవగాహన



పోషణపక్వాడ అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 10 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ఐసీడియస్ ప్రాజెక్టు పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం బ్రహ్మసముద్రం సెక్టార్ పిల్లల పల్లి గ్రామం నందు పోషణ పక్వాడ కార్యక్రమమును సూపర్ వైజర్ ఖాసీంబి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలియ చేయడం జరిగింది ఈసందర్భ గా మాతృ శిశు ఆరోగ్యం పై గర్భవతులకు బాలింతలకు, తల్లులకుఆరోగ్యం గురించి అవగాహన కల్పించడం మరియు సరైన పోషకాహారము 1000 రోజుల ప్రాముఖ్యత గురించి మరియు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రల గురించి, గర్భవతి సమయంలో తల్లి పోషకాల అహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలి అలాగే తల్లికి ఎటువంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా ఉండేలా కుటుంబ సభ్యులుస్నేత సహాయపడాలి తల్లి చుట్టూ ఆరోగ్యకరమైన ప్రేరణ నిచ్చి మద్దతుగా ఉండే వాతావరణాన్ని కల్పించడం వల్ల పుట్టిన శిశువు ప్రపంచాన్ని సానుకూలంగా చూడగలుగుతాడు మరియు శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని దీనివల్ల తల్లి పుట్టబోయే బిడ్డ మధ్య బలమైన బంధం పెంపొందించబడుతుందనితెలియచేసారు ఎంపీహెచ్ఏఎం ప్రతాపరెడ్డి సార్ మాట్లాడుతూ హెల్త్ చెకప్స్ పౌష్టికాహారము టీకాలు మరియు విశ్రాంతి ఆసుపత్రిలో ప్రసవం గురించే తెలియజేశారు జంక్ ఫుడ్ మసాలాలు ఎక్కువ తీసుకోకూడదు. ఎండాకాలంలో సంరక్షణ గురించి తెలియజేశారు యం సి హెచ్ కార్డు గురించి వివరించారు. డిజిటల్ అసిస్టెంట్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు మొబైల్ ఇస్తే జరిగే పరిణామాల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో

## చెలిమేపల్లెలి పోషణ పక్వాడ కార్యక్రమం పై అవగాహన



పోషణపక్వాడ అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 10 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ఐసీడియస్ ప్రాజెక్టు పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి సెక్టార్ చెలమేపల్లి గ్రామం నందు పోషణ పక్వాడ కార్యక్రమమును సూపర్ వైజర్ రామాంజనమ్మ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలియ చేయడం జరిగింది ఈసందర్భ గా మాతృ శిశు ఆరోగ్యం పై గర్భవతులకు బాలింతలకు, తల్లులకుఆరోగ్యం గురించి అవగాహన కల్పించడం మరియు సరైన పోషకాహారము 1000 రోజుల ప్రాముఖ్యత గురించి మరియు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రల గురించి, గర్భవతి సమయంలో తల్లి పోషకాల అహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలి అలాగే తల్లికి ఎటువంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా ఉండేలా కుటుంబ సభ్యులుస్నేత సహాయపడాలి తల్లి చుట్టూ ఆరోగ్యకరమైన ప్రేరణ నిచ్చి మద్దతుగా ఉండే వాతావరణాన్ని కల్పించడం వల్ల పుట్టిన శిశువు ప్రపంచాన్ని సానుకూలంగా చూడగలుగుతాడు మరియు శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని దీనివల్ల తల్లి పుట్టబోయే బిడ్డ మధ్య బలమైన బంధం పెంపొందించబడుతుందనితెలియచేసారు ఎంపీహెచ్ఏఎం ప్రతాపరెడ్డి సార్ మాట్లాడుతూ హెల్త్ చెకప్స్ పౌష్టికాహారము టీకాలు మరియు విశ్రాంతి ఆసుపత్రిలో ప్రసవం గురించే తెలియజేశారు జంక్ ఫుడ్ మసాలాలు ఎక్కువ తీసుకోకూడదు. ఎండాకాలంలో సంరక్షణ గురించి తెలియజేశారు యం సి హెచ్ కార్డు గురించి వివరించారు. డిజిటల్ అసిస్టెంట్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు మొబైల్ ఇస్తే జరిగే పరిణామాల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామాంజనమ్మ ఎం పి హెచ్ ఏ ఎం ప్రతాపరెడ్డి ఏఎన్ఎం సువర్ణ అంగన్వాడి వర్కర్ మంజుల హెల్పర్ ద్రాక్షాయిని డిజిటల్ అసిస్టెంట్ హరి డిఇఓ వన్నూరు స్వామి ఆశా వర్కర్ గౌరమ్మ గర్భవతులు బాలింతలు తల్లులు పాల్గొన్నారు

## "జలధార"పథకం విజయవంతానికి గ్రామస్తులు సహకరించాలి

**ఎంపీడీఓ జిలానిభాషా గ్రామస్థులకు పిలుపు**



ఎంపీడీఓ జిలానిభాషా

శెట్టూరు,ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండలకేంద్రంలో స్థానిక సచివాలయం వద్ద ఆగ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ జిలాని భాషా శుక్రవారం"జలధార" కార్యక్రమం అమలు, పురోగతిపై సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు వాటర్ కమిటీ సభ్యులు వన్నూర్ రెడ్డి ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు జలధార పథకం లక్ష్యాలు, గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితులు, భూగర్భ జలాల స్థితి వంటి అంశాలను వివరించారు. గ్రామాలలో శుద్ధమైన తాగునీటిని అందించడం, నీటి వనరుల సంరక్షణ, వర్షపు నీటి సంరక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజాప్రతినిధు లు మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. ట్యాంకర్లు, పైపులైన్ మరమ్మతులు, బోర్‌వెల్ పునరుద్ధరణ వంటి చర్యలను వేగవంతం చేయాలని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జలధార పథకాన్ని విజయవంతం చేయడానికి గ్రామస్థులు సహకరించాలని పిలుపునిచ్చారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చేపలు వేటకు వెళ్ళితే కఠిన చర్యలు

బెళుగుప్ప, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్లోకి తమాషాఖా అనుమతిలేకుండా చేపలు వేటకు వెళ్ళితే కఠిన చర్యలు తీసుకుంటామని మత్స్య శాఖా అధికారి పెద్దబాబు నాయక్ శుక్రవారం హెచ్చరించారు వేలంపాట నిర్వహించిన తరువాత పోవాలన్నారు. ఈ సమస్య పై తగు చర్యలు తీసుకోవాలన్ని శివ కు పిర్యాదు చేశారు

## హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

**- కారు, బైకులు, సెల్‌ఫోన్లు స్వాధీనం**



వివరాలు వెల్లడిస్తున్న సిఐ, ఎస్ఐలు

లేపాక్షి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

లేపాక్షి మండల పరిధిలోని మానేపల్లి సమీపంలో జరిగిన బెంగళూరు యువకుడు వినయ్‌కుమార్ హత్య కేసును హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, పోలీసులు ఛేదించారు. ఈ హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక కారు, రెండు ద్విచక్రవాహనాలు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ, ఎస్ఐలు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ, ఎస్ఐలు వివరాలు వెల్లడించారు. బెంగళూరుకు చెందిన వినయ్‌కుమార్ ఈ నెల 4వ తేదీన మానేపల్లి సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్ద శవమై కనిపించాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం నిందితులు మానేపల్లి సమీపంలోని ఒక మామిడి తోపులో ఉన్నారన్న విశ్వసనీయ సమాచారంతో సిఐ జనార్ధన్, ఎస్ఐ నరేంద్రలు సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన రాజు, శ్రేయాస్, వేణుగోపాల్‌లను పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వారిని విచారించగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. వ్యక్తిగత కక్షలు, కుటుంబ విభేదాలు, వ్యక్తిగత కారణాల నేపథ్యంలో వినయ్‌కుమార్‌ను వదిలించుకోవాలని నిందితుడు రాజు పతకం వేశాడు. ఈ నెల 4వ తేదీ రాత్రి వినయ్‌కుమార్‌పై క్రికెట్ బ్యాట్‌తో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేశారు. అనంతరం ఆధారాలు దొరకకుండా మృతుడిని, అతని వాహనాన్ని హంద్రీనీవా కాలువలో పడేసినట్లు నిందితులు నేరాన్ని అంగీకరించారు. త్వరితగతిన కేసును ఛేదించి, నిందితులను అరెస్టు చేసిన హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ అభినందించారు.

## నాగేపల్లి ఆంజనేయస్వామి దేవాలయంకు లక్ష విరాళం

కనేకల్లు ఏప్రిల్ 10 ప్రభాతవార్త



లక్ష విరాళం అందిస్తున్న చంద్రశేఖర్ హేమ దంపతులు

మండల పరిధి లోని అతి పురాతనమైన పవిత్రమైన నాగేపల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం రాజగోపురం నిర్మించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. నాగేపల్లి గ్రామానికి చెందిన వుప్పర గిడ్డి కేసన్న 3వ కుమారుడు చంద్రశేఖర్ హేమ దంపతులు మొట్ట మొదటి సారిగా ఒక లక్షరు పాయలు విరాళంగా నాగేపల్లీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో పెద్దల సమక్షంలో శుక్రవారం అందజేశారు. రాజగోపురం నిర్మాణం చేపట్టాలంటే భారీగా నిధులు ఖర్చవుతాయి ఉదార మనస్వత్వంతో చంద్రశేఖర్ హేమా దంపతులు లక్ష రూపాయల విరాళం అందించడం శుభ పరిణామం అని ఆలయ పెద్దలు వాలం వెంకటేష్ తదితరులు అన్నారు.

## సమాచార హక్కు ప్రాథమిక హక్కు

రాయదుర్గం ఏప్రిల్ 10 ప్రభాత వార్త



ఫోటో రైట్ అప్....మాట్లాడుతున్న సీనియర్ అసిస్టెంట్ సుచరిత

ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందడమనేది ప్రతి పౌరుని ప్రాథమిక హక్కని సీనియర్ అసిస్టెంట్ వి.సుచరిత స్వరూప్ పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్ హెచ్. నల్లప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ వి.సుచరిత స్వరూప్ మాట్లాడారు. సమాచార హక్కును అనుసరించి ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన అన్ని విషయాలను ప్రజలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు కోరిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో పొందవచ్చన్నారు. పాలనలో పారదర్శకత సాధించడం కోసం 2005లో ఈ చట్టాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో నైనా సాధారణ సమాచారాన్ని 30 రోజుల్లో పొందవచ్చన్నారు. జీవించే హక్కు, వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన సమాచారమైతే 48 గంటల్లో పొందవచ్చన్నారు. నిబంధనల ప్రకారం ప్రజలకు సమాచారం అందించడంలో అధికారులు విఫలమైతే వారిపై సమాచార కమిషనర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం న్యాయవాది సాయి తేజ, సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది వరలక్ష్మి, రాకీమ్ రాజా, ప్రజలు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

గుత్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



సబ్‌రిజిస్ట్రార్ మాట్లాడుతున్న దృశ్యం

ప్రజల సంక్షేమంపై ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్ మంజునాథయాదవ్ సూచించారు. స్థానిక కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం సమాచార హక్కు చట్టం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రిజిస్ట్రేషన్ కోసం వేసి ఉండాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా స్లాట్ బుకింగ్ సిస్టం ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అనుమేష్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కెంపమ్మ చౌడమ్మకు జ్యోతులు సమర్పణ

రొళ్ల ఏప్రిల్ 10(ప్రభాత వార్త):



అమ్మవారికి జ్యోతులను సమర్పిస్తున్న దృశ్యం

మండలంలోని దొమ్మరహట్టి గ్రామంలో వెలసిన శ్రీ కెంపమ్మ చౌడమ్మ అమ్మవారికి స్థానిక గ్రామస్తులు ప్రత్యేక పుష్పాలంకరణ కుంకుమార్చన కార్యక్రమం ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో మహిళలు ఉపవాస దీక్షతో బియ్యం పిండితో చేసిన సెలిమిడిని జ్యోతులుగా చేసుకొని మేళతాళలతో వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి దేవాలయాలకు చేరుకుని ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## లక్ష్మినరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు

**-ఆహ్వాన పత్రిక వివరాలను ఛైర్మెన్, అధికారులకు అందించిన అర్చకులు**



బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు చేస్తూ వివరాలను ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు తదితరులకు అందిస్తున్న అర్చకులు

ఉరవకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల తేదీలను ఖరారయ్యాయి.



ధర్మకర్తల మండలి తొలి సమావేశం దృశ్యం

ఆలయ అర్చకులు, వేదపండితులు ఆగమ శాస్త్రం మేరకు బ్రహోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ నిర్వహించే కార్యక్రమాలు ఖరారు చేస్తూ రూపొందించిన వివరాలను శుక్రవారం ఆలయంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యులకు అందజేశారు. 10 రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలను శాస్త్రోక్తంగా, వైదికంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి ఉత్సవాలను విజయవంతంగా చేయాలని ఆలయ అర్చకులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు దగ్గర మాధవి, బొల్లినేని పద్మాక్షి, బోయ రాములమ్మ, రామకృష్ణ, కురుబ ఇందిరమ్మ, ఎర్రమ్మ, ధనుంజయ ఆచారి, ఆమళ్లదిన్నె చంద్రమౌళి, ఎం.సి.నారాయణప్ప, అర్చకులు ద్వారకనాధాచార్యులు, గుండురావుస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ధర్మకర్తల మండలి తొలి సమావేశంలో మంత్రి ఆదేశాల అమలుకు తీర్మాణం:** పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండల తొలి సమావేశం శుక్రవారం ఆలయంలో ఛైర్మెన్ రేగటి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. ఇటీవల క్షేత్రాన్ని సందర్శించిన సమయంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేసిన సూచనల మేరకు బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ పనులు చేపట్టడానికి నిర్ణయాలు తీసుకున్నారు. రథానికి పూర్తి స్థాయిలో మరమ్మతులు, కోనేర్ల చుట్టూ ఫెన్సింగ్, ఉత్తర ద్వార మెట్ల మార్గంలో వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం స్టీల్ రైలింగ్, మరిన్ని సీసీ కెమెరాలు, నిరంతర విద్యుత్ సరఫరా, చలువ పందిళ్లు, తాగునీటి వసతి తదితర పనులు, సౌకర్యాలు కల్పించడానికి తీర్మాణం చేశారు.

## ఆర్గానిక్‌లో సోము ఆరితేరాడు... ఆర్గానిక్‌లో అగ్ర పదవి సాధించాడు

**-బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఆర్గానిక్ కన్వీనర్‌గా...కొండ్రెడ్డిపల్లి సోముకు ఛాన్స్ -నియామక పత్రాన్ని అందజేసిన...రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్**

గోరంట్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



నియామకపత్రాన్ని అందుకుంటున్న సోమశేఖర్

ఆర్గానిక్ వ్యవసాయ దిగుబడుల్లో ఆరితేరి ఆదర్శ రైతుగా గుర్తింపు పొందిన గోరంట్ల మండలం కొండ్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు బి.ఆర్ సోమశేఖర్ భారతీయ జనతా పార్టీ అనుబంధ సంఘం కిసాన్ మోర్చాలో జిల్లా ఆర్గానిక్ అధ్యక్షునిగా పదవి దక్కించుకొని అందరి మన్ననలు పొందుతున్నారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించిన నియామకం శుక్రవారం జిల్లా కార్యాలయంలో జరిగింది. సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా ఆర్గానిక్ కన్వీనర్‌గా సోమశేఖర్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సామల ప్రకాష్‌నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రోత్సహించడం, వారిని ఒక వేదికపైకి తీసుకురావడం, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రతి రైతుకు చేరవేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులను భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షిస్తూ పార్టీని గ్రామీణ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, కిసాన్ మోర్చా కౌలు రైతుల రాష్ట్ర కోకన్వీనర్ హనుమంత్ రెడ్డి, సురేందర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

## గేట్స్ విద్యార్థికి జాతీయ స్థాయి టెక్ ఫెలోషిప్

గుత్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి కిరణ్‌కుమార్ జాతీయస్థాయిలో టెక్ ఫెలోషిప్ సాధించాడు. కళాశాలలో ఆఖరి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న ఇతను ప్రతిష్టాత్మమైన ఆల్గో యూనివర్సిటీ టెక్ ఫెలోషిప్ సాధించాడు. తద్వారా ఇతనికి లక్ష రూపాయల స్కాలర్‌షిప్, టాప్ కంపెనీలలో కోటి రూపాయల వరకు జీతం ప్యాకేజీ అందే అవకాశం ఉంది. విద్యార్థిని కళాశాల ఎండి రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ నమ్రత, హెచ్ఓడి ఇనయతుల్లా, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్, తదితరులు అభినందించారు.

## ప్రసవానికి వెళుతూ...మార్గమధ్యంలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన అనూష

గోరంట్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

గోరంట్ల ప్రభుత్వాసుపత్రి నుంచి ప్రసవం నిమిత్తం పుట్టపర్తి మండలం గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనూష అనే మహిళను 108లో హిందూపురంకు తీసుకెళుతుండగా మార్గమధ్యంలో హిందూపురం సమీపంలోని బిట్ కాలేజీ వద్ద ప్రసవం జరిగి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు 108 సిబ్బంది తెలిపారు. అయితే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు ఈఎంఐ శ్రీనివాసులు, పైలెట్ నరసింహులు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ..!

రాప్తాడు,
ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని యం.చెర్లోపల్లి గ్రామానికి చెందిన నీరుగంటి లక్ష్మినారాయణ కుమార్తె లక్ష్మిప్రణీత-వీరేష్ దంపతుల వివాహ కార్యక్రమం గురువారం జరిగింది. శుక్రవారం రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మీ వైవాహిక జీవితం సాఫీగా జరగాలని ఆకాంక్షించారు.



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

## అధైర్య పడకండి.. అండగా ఉంటాం..!

రాప్తాడు,
ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని యం చెర్లోపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచు కాపాడం నాగన్న మూడు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి శుక్రవారం నాగన్న ఇంటికి చేరుకుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించి నాగన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.



బాధితులను ఓదార్చు తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

## రేపు ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

జిల్లాలోని ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరమునకు 6వ తరగతిలో విద్యార్థులను చేర్చుకొనుటకై ఈనెల 12వ తేదీ ఆదివారము జిల్లాలోని అన్ని ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ మండలములో ఆదర్శ పాఠశాలలు పనిచేయుచున్నవో ఆ పాఠశాలలోనే ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడే ప్రవేశ పరీక్షకు హాజరుకావాలని ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్‌ని సంబంధిత వెబ్సైట్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు.

## కేజీబీవీల్లో ప్రవేశాలకు మరోసారి గడువు పెంపు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ)ల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ఈ నెల (ఏప్రిల్) 20 వరకు గడువు పెంచినట్లు సమగ్ర శిక్ష ఏపిసి టి.శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కేజీబీవీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 6, 11 తరగతుల్లో ప్రవేశాలు 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఏప్రిల్ 10వ తేదీతో ముగిసినప్పటికీ, విద్యార్థులు, తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఈ నెల 20వ తేదీ వరకు సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు పొడిగించారని తెలియజేసారు. ఏవైనా సమస్యలు, సందేహాలకు ఉన్న యెడల 7993329115, 7075039990 నంబర్లకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పని దినాలలో సంప్రదించాలని కోరారు.

## టీచర్ల సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలు తెలియజేయండి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల స్కూల్ అసిస్టెంట్ నుండి హెచ్ఎంల సీనియార్టీకి సంబంధించి వారి సీనియార్టీ జాబితాను మూడవ సారి శుక్రవారం డీఈఓ బ్లాగులో అందుబాటులో ఉంచడం జరిగిందని, దీనిపైన ఉపాధ్యాయులు ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 15వ తేదీలోగా వారి అభ్యంతరాలను రాతపూర్వకంగా, తగిన ఆధారాలతో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలని ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉపాధిహామీ పథకం కోసం మూడు రోజుల పాదయాత్ర ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి....** ఉపాధిహామీ పథకంకు 90శాతం గతంలో కేంద్ర నిధులు ఇచ్చేదని, ఇప్పుడు ఆ పథకానికి 60శాతం మాత్రమే కేంద్రం నిధులు ఇస్తోందని తద్వారా నిధులు లేక 40శాతం నిధులు కేటాయించలేక రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించలేని పరిస్థితి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కూలీలకు హక్కుగా ఉన్న ఉపాధిహామీ పథకాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక స్కీంగా మార్చిందని ఈ విషయంలో ఉద్యమాలు చేసి గతంలో ఉన్న పథకాన్ని పునరుద్దరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య మాట్లాడుతూ.. కార్మికుల ఉపాధిహక్కులను పొట్టకొట్టే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యత్నిస్తోందని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు ఆపేందుకు తీసుకొచ్చిన ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం యత్నిస్తోందని ధ్వజమెత్తారు. గతంలో ఉన్న గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలని కార్మికులకు అండగా నిలబడాలన్న ఉద్దేశ్యంతో సిపిఐ చేపట్టిన పాదయాత్రకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, ప్రజా, రైతు సంఘాల నుంచి మద్దతు లభిస్తోందని ఆయన వెల్లడించారు. ఈ మూడు రోజుల పాదయాత్రలో ఎక్కడికక్కడ గ్రామీణ ప్రజలు, కూలీలు మద్దతు పలికి ఉద్యమానికి చేయూతనివ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

చివరలో మద్దతుగా పాల్గొన్న వైఎస్.షర్మిల :

సిపిఐ చేపట్టిన పాదయాత్రలో శుక్రవారం సాయంత్రం ముగింపు సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల పాల్గొని సంఘీభావం ప్రకటించారు. పాదయాత్ర చేపట్టిన సిపిఐ రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు మద్దతు ప్రకటిస్తూ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని మంచి ఉద్దేశ్యంతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని కూలీలకు హక్కుగా తీసుకొచ్చిందని, ఆ పథకాన్ని పునరుద్దరించాల్సిన అవసరం ఉందని వైఎస్.షర్మిల నొక్కి చెప్పారు.

## రాయలసీమకు అసలైన ద్రోహి జగన్ రెడ్డే

**మొదటిపేజీ తరువాయి....** జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రాయలసీమకు ఏం చేశాడనే విషయాన్ని చెప్పాలి. జగన్ రెడ్డి పిచ్చి తుగ్లక్ పాలనలో రాయలసీమ రైతులకు ఎలాంటి ప్రయోజనం చేయలేదన్నారు. గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్, బిటి ప్రాజెక్ట్ లాంటి 102 రాయలసీమ ప్రాజెక్టుల పనుల్ని జీఓ 365 తో జగన్ ప్రభుత్వం ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. ముందుగా ఈ విషయంపై వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలి! రాయలసీమ రైతులకు ఉపయోగకరమైన డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని కూడా జగన్ రద్దీ చేశారన్నారు. 2026-27 ఆర్థిక బడ్జెట్‌లో రూ.10,014 కోట్లు ఒక్క రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయించారని ఆయన గుర్తు చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్తో సహా నేటి రాయలసీమ ప్రాజెక్టుల్లో 80 శాతం ఎన్టీఆర్.చంద్రబాబు నిర్మించినవేనని అంబికా గుర్తు చేశారు. టిడిపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి మాట్లాడుతూ.. జగన్ పాలనలోనే ఆగిపోయిన రాయలసీమ లిఫ్టును ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఎలా అపివేస్తుందన్నారు.

జగన్ జమాన 2021లో ఆగిపోయిన లిఫ్ట్ నిర్మాణాలకు నాలుగేళ్ళల్లో అనుమతులు ఎందుకు జగన్ ప్రభుత్వం సాధించలేకపోయారన్నారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందడానికి కుట్ర చేసింది మన రాయలసీమ వాసులు ఇంకా మర్చిపోలేదన్నారు. దాదాపు రాయలసీమ హార్టికల్చర్ హబ్ కోసం రూ.30 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం శుభపరినమని పేర్కొన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే ఒక యజ్ఞానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదు పూనుకున్నారని, దానికి ఇప్పుడు రాక్షసుల్లా వైసీపీ నాయకులు అడ్డుపడకుండా సహకరించాలని హితువు చెప్పారు.

## యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో వన్డే నేషనల్ సింపోజియం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో క్వాంటం కంప్యూటింగ్‌పై వన్డే నేషనల్ సింపోజియం శుక్రవారం గణిత శాస్త్రం, గణాంక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ డా.సి.సోమశేఖర రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి అనంతరం మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీలో పరిశోధన, అభ్యసనలో విద్యార్థులు ముందుండాలని పిలుపునిచ్చారు. వైస్ ఛైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ ..క్వాంటం అల్గారిథంలు, వాటి ప్రయోగాత్మక అనువర్తనాలపై అద్భుతమైన ఉపన్యాసం ఇచ్చారు. క్వాంటం కంప్యూటింగ్ రంగంలో భారతదేశం తీసుకె ళ్లాల్సిన పథంపై విద్యార్థులు, పరిశోధకులకు మార్గదర్శకం అందించారు. ప్రిన్సిపాల్ డా. ఎన్.ఏ.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీలో భారతదేశం యొక్క భవిష్యత్తు దిశను నిర్దేశించడంలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన వేదిక అని తెలిపారు. ముఖ్య అతిథిగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గణిత శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ జి.శోభ లత హాజరై సదస్సును ప్రారంభించారు. ఆమె తన ప్రసంగంలో.. క్వాంటం కంప్యూటింగ్ ఆధునిక సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుందని, విద్యార్థులు ఈ రంగంలో పరిశోధన చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డా.మహేశ్వరరావు వల్లూరి, వ్యవస్థాపకుడు, సీఈఓ చీఫ్ సైంటిస్ట్, క్విన్‌ఫోసిస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ పాల్గొని, క్వాంటం కంప్యూటింగ్‌లో తాజా అభివృద్ధులు, పరిశ్రమలో దాని వినియోగాలు మరియు భవిష్యత్ అవకాశాలపై విశదీకరించారు. అనంతరం డా.జి.రమ్య, అసోసియేట్ ప్రొఫెసర్, గణిత శాస్త్ర విభాగం, పీవీకేకే ఐటి, అనంతపురము పాల్గొని, క్వాంటం ఆల్గోరిథమ్స్, గణిత శాస్త్ర పాత్రపై సమగ్ర వివరణ అందించారు. విద్యార్థులు వివిధ రకాల పేపర్ ప్రెజెంటేషన్స్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎ.ఓ. ఎ.శ్రీనాథ్ కన్వీనర్ సి.రవికుమార్, గణాంక శాస్త్ర విభాగాధిపతి ఎం.శివశంకర్, గణిత శాస్త్రం అధ్యాపకులు ఎం.నరేష్ కుమార్, ఎం.శివతేజ, జి.గురుప్రసాద్, యస్.నజ్మా బేగం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఏర్పాటు చేసిన సింపోజియంను పరిశీలిస్తున్న దృశ్యం

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి ఆమె తిరుమలకు వెళ్లారు. ఉదయం బ్రేక్ దర్శనంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేయగా, రంగనాయక మండపంలో వేద పండితులు ఆశీర్వాదం అందజేశారు. తిరుమలలోని మాతృ శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో కలిసి భోజనం చేశారు. భక్తులతో మాట్లాడి తిరుమలలో సౌకర్యాలు, దర్శనం, భోజనం ఎలా ఉన్నాయన్నది తెలుసుకున్నారు. ఆ తర్వాత తిరుమలలోని అతిథి గృహంలో కొవ్వూరు మాజీ శాసనసభ్యులు, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌తో మర్యాద్యాపూర్వకంగా భేటి అయ్యారు. ఇరువురు పలు అంశాల గురించి చర్చించుకున్నారు. తిరుమల పర్యటన అనంతరం ఆమె శ్రీకాళహస్తికి వెళ్లారు. అక్కడ శ్రీకాళహస్తీశ్వరున్ని, జ్ఞాన ప్రసూనాంబికా దేవి (పార్వతి) అమ్మవారిని, విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర స్వామిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే సునీతకు తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తిరుమలలో సౌకర్యాలు, భోజనం చాలా బాగున్నాయని భక్తులు చెబుతున్నారన్నారు.



స్వామివారిని దర్శించుకుని వస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో 421 ఎంపిక

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

జవహర్ నాలెడ్జ్ సెంటర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పద్మశ్రీ మాట్లాడుతూ.. యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 28 సంస్థలు పాల్గొని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాయన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ నోడల్ కోఆర్డినేటర్ జీవన్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారులు సూర్య నారాయణ, పి.వి.ప్రతాపరెడ్డి, పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన, ఇతర సమీప కళాశాలల నుండి వచ్చిన అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు. జాబ్ మేళాకు మొత్తం 685 మంది విద్యార్థులు హాజరుకాగా, వివిధ కంపెనీల ప్రతినిధుల ద్వారా నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో 421 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళా విద్యార్థులకు ఉపాధి దిశగా మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ విజయంపై కళాశాల ప్రిన్సి పాల్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కళాశాల కృషి చేస్తుందని తెలిపారు. ఈ జాబ్ ఫేర్ నిర్వహణలో సహకరించిన సంస్థలకు, సిబ్బందికి మరియు విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపింది.



ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు

## విద్యార్థులు పారిశ్రామికవేత్త లక్షణాలు అలవర్చుకోవాలి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

నగరంలోని జిల్లా సైన్స్ సెంటర్‌లో శుక్రవారం జిల్లా స్థాయి పారిశ్రామికవేత్తల ఆలోచన విధానంలో భాగంగా వివిధ పాఠశాలల నుండి నమూనాలను ప్రదర్శించారు. వీటి నుండి జడ్పిహెచ్ఎస్ తిమ్మంపల్లి విద్యార్థులైన ఎస్.శహిన, టి.రాణిలు ప్రదర్శించిన రీసైక్లింగ్ ఆఫ్ టమోటో పీల్స్‌కు మొదటి బహుమతి, జడ్పిహెచ్ఎస్ వెంకటాపురం విద్యార్థులు సి.కావ్య, సి.సుమ కామినిలు ప్రదర్శించిన సోలార్ ఐరనింగ్ కార్ట్‌లకు ద్వితీయ బహుమతి లభించింది. ఇందులో ముఖ్య అతిథిగా ఇంచార్జీ డీఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే పారిశ్రామికవేత్తల లక్షణాలు అలవర్చుకోవాలనే ఉద్దేశం తోనే 9వ విద్యార్థులకు టైం టేబుల్‌లో ఎంపిడిఓకి పీరియడ్స్ కూడా కేటాయించడం జరిగిందన్నారు. మరొక ముఖ్య అతిథి డిసిఇబి సెక్రటరీ బి.శ్రీనివాసులు, సైన్స్ క్యురేటర్ బాలమురళి, ఈఎండిపి జిల్లా కోఆర్డినేటర్ గోపాల్, ఎన్‌జిసి రీజనల్ కోఆర్డినేటర్ ఆనంద భాస్కర్ రెడ్డి, ఎఎంఓ వేణు గోపాల్, ఆర్ట్స్ కాలేజీ అధ్యాపకులు జీఎల్ఎన్ ప్రసాద్, కిరణ్, డిఎస్ఓ ఎన్. నరసింహారెడ్డి మార్గదర్శక ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు. వీరు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి ఈఎండిపి ఎక్స్‌పోలో పాల్గొన్నారు.



బహుమతులు, అందుకున్న ప్రశంసా పత్రాలను చూపుతున్న విద్యార్థులు

## అండర్-19 జిల్లా క్రికెట్‌లో సాయి విజ్ఞాన్ స్కూల్ విద్యార్థి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

స్థానిక మూడోవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్.పునితీశ్వర్‌రాజ్ అనే విద్యార్థి అండర్-19 డిస్ట్రిక్ట్ క్రికెట్ టీమ్‌లోఎన్నికైనందుకు పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు పాఠశాల ప్రిన్సిపల్ జి.లావణ్య రామ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పునితీశ్వర్‌రాజ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే భవిష్యత్తులో కూడా క్రికెట్ లో రాణించి ఆరోగ్యంగా ఉంటూ తమ తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని పునీత్ కు సూచించారు. అనంతపురం ఆర్‌డిటి స్టేడియంలో గతవారం నుండి అనగా ఏప్రిల్ 3వ తేదీ నుండి అండర్-19 క్రికెట్ పోటీ ప్రాబబుల్స్‌లో సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థి ఎస్.పునితీశ్వర్ రాజ్ టాప్ స్కోరర్ గా నిలిచి డిస్ట్రిక్ట్ టీమ్ లో చోటు సంపాదించాడు. గతంలో కూడా అండర్-14 డిస్ట్రిక్ట్ తరపున ఆడి మంచి స్కోర్ సాధించాడు. పిల్లలకు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనే అవకాశం ఇచ్చి ప్రోత్సహిస్తున్న సాయి విజ్ఞాన్ పాఠశాల డైరెక్టర్లు మరియు ప్రిన్సిపల్ కు పునీత్ తల్లిదండ్రులైన నాగరాజు మరియు సావిత్రి గారు ధన్యవాదాలు తెలియజేశారు.





అండర్-19 జిల్లా క్రికెట్‌కు ఎంపికైన విద్యార్థులు

## కూటమి ప్రభుత్వంపై ఫేక్ ప్రచారాలు మానుకోవాలి

### - కీలక ప్రాజెక్ట్ పనులను రద్దు చేసిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి

### - శింగనమలఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల ఏప్రిల్ 10 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంపై ఫేక్ ప్రచారాలు మానుకోవాలని కనీసం డ్రిప్ ఇరిగేషన్ కూడా ఇవ్వని నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిఅనిశింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆరోపించారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో రాయలసీమ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, రైతులకు ప్రయోజనం చేకూరే ప్రాజెక్టులను జీఓ 365 ద్వారా ప్రీక్లోజర్ చేయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్, బిటి వంటి మొత్తం 102 ప్రాజెక్టులను ఎందుకు రద్దు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో రాయలసీమకు కనీసం రూ.2 వేల కోట్లు కూడా కేటాయించకపోవడం దురుద్దేశపూర్వకమని ఆరోపించారు. రైతులకు ఎంతో ఉపయోగకరమైన డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని రద్దు చేయడం వల్ల ఉద్యానవన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. అన్నమయ్య ప్రాజెక్ట్ విరిగిపోవడం వల్ల 39 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై బాధ్యత ఎవరిదో చెప్పాలని ప్రశ్నించారు. అలాగే హంద్రీనీవా ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని పెంచకుండా, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను నిలిపివేయడం వెనుక ఉన్న కారణాలను వెల్లడించాలని కోరారు.మాజీ సీఎం అనేకసార్లు ప్రధానిని కలిసినా ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు ఎందుకు సాధించలే కపోయారని ప్రశ్నించారు. రాయల సీమ లిఫ్ట్ ప్రాజెక్టుపై స్టే వచ్చిన తర్వాత నాలుగేళ్ల పాటు కౌంటర్ అఫిడవిట్ కూడా వేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ఇదే సమయంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాయలసీమకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి రూ.20 వేల కోట్లకు పైగా ఖర్చు చేసి అనేక ప్రాజెక్టులను పూర్తి చేశారని గుర్తుచేశారు. హంద్రీనీవా, గాలేరునగరి వంటి ప్రాజెక్టుల ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిందని తెలిపారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, 202627 బడ్జెట్‌లో రూ.10,014 కోట్లు కేటాయించడం దీనికి నిదర్శనమని చెప్పారు. హార్టికల్చర్, సోలార్, డ్రోన్ హబ్‌లుగా రాయలసీమను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడించారు.రాజకీయ లబ్ధి కోసం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం వైసీపీ నాయకుల లక్ష్యమని, ప్రాజెక్టుల పేరిట అవినీతి చేసి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రాయలసీమను రత్నాల సీమగా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి యజ్ఞానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పిలుపునిచ్చారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

## భవిష్యత్ తరాల కోసం నీటి హక్కులను కాపాడుకుందాం

**మొదటిపేజీ తరువాయి....** మండిపడ్డారు.గతంలో హంద్రీనీవాను 40 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు పరిమితం చేసిన చరిత్ర చంద్రబాబుదని, ఇప్పుడు కూడా 6300 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు కుదించి నిధులు దోపిడీ చేశారని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఎంతో దూరదృష్టితో వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారని తెలిపారు. అమరావతి రాజధాని పేరుతో ఒకే చోట నిధులు ఖర్చు పెడితే వెనుకబడిన ప్రాంతాల పరిస్థితి ఏంటని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర విభజనకు ముందు తొమ్మిదిన్నరేళ్ల సీఎంగా ఉన్న చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టులను పునాదిరాళ్లకు మాత్రమే పరిమితం చేశారని దుయ్యబట్టారు. అందరూ కలిసికట్టుగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్, మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తయితేనే శ్రీశైలం ప్రాజెక్టు నుంచి తగిన స్థాయిలో నీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుతం 854 అడుగుల స్థాయిలో నీరు తరలించడం సాధ్యం కాదని, ఈ ప్రాజెక్టు ద్వారా నీటి వాటాలను కాపాడుకోవచ్చని తెలిపారు. వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, సమన్వయకర్తలు రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకుల్‌నాథ్‌రెడ్డి, కేవీ రమణ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చంద్రబాబు మౌనం అనుమానాస్పదమని అన్నారు. ఒకవైపు ఈ ప్రాజెక్టును "దొంగ ప్రాజెక్టు అని అంటూనే, మరోవైపు వేల కోట్ల రూపాయల బిల్లులు ఎందుకు చెల్లించారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితేనే రాయలసీమ ప్రాజెక్టులకు నీరు అందుతుందని పేర్కొన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వంపై పోరాటాలు కొనసాగించాలన్నారు. రాయలసీమకు సాగు, తాగు నీటి విషయంలో జరుగుతున్న అన్యాయంపై ఐక్య ఉద్యమాలే మార్గమని స్పష్టం చేశారు. రాయలసీమ ప్రజలు టీడీపీ కూటమికి పట్టం కట్టినప్పటికీ, ప్రస్తుతం ఆ ప్రభుత్వం చేస్తున్న పనులు ప్రజలను నిరాశపరుస్తున్నాయని అన్నారు. అందరూ కలిసికట్టుగా ప్రభుత్వం మెడలు వంచి రాయలసీమ ప్రయోజనాలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసెంబ్లీ నియోజక వర్గాల పరిశీలకులు, పీఏసీ, సీఈసీ, ఎస్ఈసీ సభ్యులు,రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులతోపాటు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్ గార్లదిన్నె :02మార్తాడు గ్రామంలో తోటను పరిశీలిస్తూ రైతులతో పంటల పరిస్థితులపై జిల్లా కలెక్టర్ చర్చిస్తున్న దృశ్యం..రైతులతో కలెక్టర్ ఓ. ఆనంద్ ప్రత్యక్ష సమావేశం.మార్తాడు, కోటంక గ్రామాల్లో సమస్యలపై చర్చ..గార్లదిన్నె,ఏప్రిల్ 10, ప్రభాత వార్త : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ఐఏఎస్ గార్లదిన్నె మండలంలోని మార్తాడు, కోటంక గ్రామాలను సందర్శించి రైతులతో ప్రత్యక్షంగా సమావేశమయ్యారు. పంటల పరిస్థితి, నీటి సమస్యలు, మార్కెట్ ఇబ్బందులపై రైతులు తమ సమస్యలను కలెక్టర్‌కి వివరించారు.రైతుల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాగు ఖర్చులు తగ్గించుకునేందుకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యంత్రాల వినియోగంపై రైతులకు సూచనలు చేశారు.ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని రైతులను ప్రోత్సహించిన కలెక్టర్ గారు, వ్యవసాయ అభివృద్ధికి అధికారులు కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బండారు ఈరమ్మ, ఎంపిడిఓ ఎం. గోపాల్, రెవెన్యూ సిబ్బంది, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోమలదొడ్డి లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

### - పంచాయతీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్

అనంతపురం రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: అనంత రూరల్ మండలం సోమల దొడ్డిగ్రామ పంచాయతీలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్ తెలిపారు. శుక్రవారం పంచాయతీలోని గ్రామ సచివాలయం వెనుక వైపు నుంచి గ్రామంలోకి వచ్చే త్రాగునీరు పైపులైను పగిలిపోయి నీరు అంతా వృధాగా పోతుండడంతో పైపు పగిలిపోయిన విషయాన్ని వాటర్ మాన్ పంచాయతీ అభివృద్ధి అధికారి పవన్‌కుమార్‌కు తెలపడంతో ఆయన వెంటనే పగిలిన పైపుకు మరమ్మత్తు పనులు చేయించి గ్రామములో నివసించే ప్రజలు ఎవరు వేసవికాలంలో తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుని ప్రజలకు త్రాగునీరు అందించడంతో అక్కడ నివసించే ప్రజలు సమస్యను సకాలంలో గుర్తించి మాకు త్రాగు నీరు అందించడం జరిగిందని గ్రామ ప్రజల అందరి తరపున పంచాయతీ అభివృద్ధి అధికారికి కృతజ్ఞతలుతెలియజేస్తున్నామని గ్రామ ప్రజలు తెలిపారు



పగిలిన పైపుకు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న పంచాయతీ అభివృద్ధి అధికారి.

## గ్రామమును స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతాం.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : అనంత రూరల్ మండలం సోమల దొడ్డి గ్రామం ను స్వచ్ఛ గ్రామంగా తీర్చి దిద్దుతామని పంచాయతీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్ తెలిపారు. శుక్రవారం పంచాయతీలోని హైవే రోడ్డుకు ఇరువైపులా గల రోడ్లపై ఉన్న చెత్తను ఆయన పంచాయితీ కార్మికులతో శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగాతీర్చిదిద్దాలని రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత, డిపిఓ, డి ఎల్ పి ఓ, డి ఎల్ డి వో, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీ వోల ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలోని హైవే రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించడం జరిగిందని సోమలదొడ్డినిస్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దామన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలకు, పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. ప్రతిరోజు ఉదయమే గ్రామము లోని ఇంటింటికి వెళ్లి ప్రజల నుంచి తడి పొడి చెత్తను వేరువేరుగా పంచాయతీ కార్మికులు సేకరించడం జరుగు తుందని, గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం ఎంత వీలైతే అంత తక్కువ చేయాలన్నారు. ప్లాస్టిక్ కడుపులోకి వెళితే ఆరోగ్యం పాడవుతుందని, మీ ఇంట్లో ఎంత ప్లాస్టిక్ వాడుతున్న దానికి బదులుగా బట్టల బ్యాగులను వాడాలని, చీర,పంచెలనుబ్యాగులు గామార్చుకోవాలని,ప్లాస్టిక్‌ను తక్కువగాఉపయోగించాలని,దానినిఅలవాటుగా మార్చుకోవాలన్నారు. అలాగే ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ కార్మికుల వచ్చినప్పుడు అందజేయాలన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామం నకు వ్యాపార వర్గాలు సహకరించాలని వ్యాపారులు స్వచ్ఛతను పాటించాలని ఎక్కడబడితే అక్కడ వ్యర్థ పదార్థాలను వేసిప్రజలకు హానికలిగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తది తరులు పాల్గొన్నారు



గ్రామంలో చెత్తను శుభ్రం చేయిస్తున్న దృశ్యం

## సంక్షేమ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలి

### -టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు

అనంతపురం ఏప్రిల్10 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు పిలుపునిచ్చారు. శుక్రవారం రూరల్ పరిధిలోని రాచనపల్లి గ్రామంలోని అహల్య రివైవల్ మనిస్ట్రీ చర్చిలో పాస్టర్ ఏసుదాసు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఈటె స్వామిదాసు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు క్రైస్తవులు, పాస్టర్ల కోసం ఈ బడ్జెట్‌లో రూ.150కోట్లు కేటాయించారని, ఈనెలలో సబ్సిడీ రుణాలు ఆన్‌లైన్‌లో ప్రారంభమౌతాయని, జెరూసలేమ్ యాత్రకు వెళ్లే వారికి రూ.60వేలు సబ్సిడి సౌలభ్యంతో పాటు చర్చి నిర్మాణాలకు రూ.5లక్షల మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున క్రిస్టియన్ వర్గాలకు అభ్యున్నతికి సిఎం తోడ్పాటు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.యేసయ్య, ఎం.వరప్రసాద్, ఉపాధ్యక్షులు సి.అనిల్ కుమార్, ట్రెజరర్ జి.ఆదాం,తో పాటు కురియన్ డేనియల్, వి.డేవిడ్‌రాజ్, డానియల్ కొండయ్య, వి.రాజశేఖర్, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.



క్రైస్తవుల సమావేశంలో మాట్లాడుతున్న ఈటె స్వామిదాసు

## 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

అనంతపురం ఏప్రిల్ 10:భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఈనెల 14వ తేదీ (మంగళవారం) నిర్వహిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి ఎం.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఎదురుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మరియు ఇతర అధికారులచే పూల మాలాంకరణతో కార్యక్రమము జరుగుతుందన్నారు. ఆ తర్వాత 10:30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ లోని డిపిఆర్సి లో సమావేశము నిర్వహిస్తున్నామన్నారు.

**CHANGE OF NAME**
I, **ALAM SIVA KIUMAR (Old Name)** S/o ALAM VENKATA NAIDU residing at H.No.6-3-75,Ram Nagar, Ananthapuramu Town & District, 515001 A.P. Changing my Name from **ALAM SIVA KIUMAR** (Old Name) to **ALAM SIVA KUMAR** (New Name). Hence forth, Iam being Called as **ALAM SIVA KUMAR** for all transactions

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## - అభివృద్ధిని ఓర్వలేక విపక్షాల విమర్శలు - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. అభివృద్ధిని ఓర్వలేక విపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితో అమరావతిని అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలకు నిద్ర పట్టడం లేదన్నారు. అమరా వతిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పరిశ్రమలు వస్తుంటే ప్రతిపక్ష పార్టీలకు ఏమి చేయాలో తెలియడం లేదన్నారు. అందుకే మావిగన్ పేరుతో కొంత పంథా ఎత్తుకొని నువ్వుల పాలవుతున్నారని ఎద్దేవా చేశారు. అధికారం చేపట్టిన మూడు నెల ల్లోనే హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి నీటి సామర్థ్యాన్ని పెంచి రైతులను ఆదుకున్న ఘనత చంద్రబా బుకే దక్కుతుందన్నారు. అంతేకాకు ండా రాయలసీమ ప్రజల కోరిక మేరకు పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తున్నారన్నారు. అంతకు ముందు ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మె ల్యే పాల్గొని ఫిర్యాదులు స్వీకరిం చారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయ ణస్వామి, పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్నచౌదరి, మున్సిపల్ కమిషనర్ ఎం. లక్ష్మీదేవి, ము న్సిపల్ కౌన్సెల్ మెంబర్ బిఎస్ కృష్ణారెడ్డి, నాయకులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తలారి మస్తానప్ప, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ - బెమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో 9, 10 వార్డులకు సంబంధించి మౌనిక థియేటర్ సమీపంలోని మసానం పేట మున్సిపల్ హై స్కూల్‌లో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజలు సమస్యలను దరఖాస్తు రూపంలో ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడికక్కడే పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరిగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, తహశీల్దారు రెడ్డిశేఖర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, వివిధ శాకల అధికారులు పాల్గొన్నారు.

# పోలీసు పిల్లలకు నాణ్యమైన విద్య - జిల్లా ఎస్పీజగదీష్



చిన్నారులతో జిల్లా ఎస్పీ జగదీష్, ఇతర అధికారులు

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త

పోలీసు పిల్లలకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ వెల్లడించారు. నగరంలోని పోలీస్ కన్వెన్షన్ హాలులో శుక్రవారం పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్ నాల్గవ వార్షికో త్సవం వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు, టీచర్ల పాత్ర కీలకమన్నారు. కార్పొరేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ఇక్కడ పాఠశాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యతో పాటు సౌకర్యాలు కూడా మెరుగ్గానే ఉన్నాయన్నారు. ఆర్డీటీ వారి సహకారంతో స్పానిష్ లాంగ్వేజ్ కూడా అదనంగా పిల్లలకు నేర్పిస్తున్నామన్నారు. చిన్న వయస్సులో నేర్చుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకునే వీలు ంటుందన్నారు. చదువుతో పాటు ఆటలు ముఖ్యమన్నారు. బాల్యం నుండే చదు వుతో పాటు క్రీడలు, ఆటలకు అలవాటు పడేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్ స్పానిష్ టీచర్, స్కూలు సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, హరినాథ్, లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర వికసిత్ భారత్ లక్ష్యాలను అధిగమించాలి

## - 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ లంకా దినకర్




మాట్లాడుతున్న 20 సూత్రాల కమిటీ రాష్ట్ర చైర్మన్ లంక దినకర్

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 10, ప్రభాతవార్త ప్రతినిధి

అధికారులు సమిష్టి కృషితో స్వర్ణాంధ్ర ,వికసిత్ భారత్ లక్ష్యాలను అధిగమించాలని, ఇందులో భాగంగా విద్య, వైద్య రంగాల్లో జిల్లా ప్రగతి సాధించాలని 20 సూత్రాల కమిటీ రాష్ట్ర ఛైర్మన్ లంకా దినకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డితో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఆయన సమీక్ష నిర్వహించారు. వైద్యశాఖ అధికారులు మాట్లాడుతూ జిల్లా జనాభా సుమారు 19.83 లక్షలు కాగా, పెనుకొండలో మెడికల్ కాలేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. జిల్లాలో ఒక జిల్లా ఆసుపత్రి (హిందూపూర్), 3 ఏరియా ఆసుపత్రులు, 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 379 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ప్రజలకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు పక్కా మెనూ అమలవుతోందనీ, వారంలో ఐదు రోజులు గుడ్లు, మూడు రోజులు చిక్కీలు , రాగిజావను విద్యార్థులకు అందజేస్తున్నారు. అలాగే ధర్మవరం తాగునీటి మెరుగుదల పథకం కింద రూ.11.18 కోట్లతో పనులు జరుగుతున్నాయనీ, ఇప్పటికే 95 పైగా పైపు లైన్ పనులు పూర్తయ్యాయన్నారు. జిల్లాలోని 32 మండలాల్లోని 2,214 నివాస ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు 3,899 పి డబ్ల్యు ఎస్ స్కీములు, 4,033 హ్యాండ్ పంపులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధి క్రింద 213 పనుల కోసం రూ.76.19 కోట్లు మంజూరయ్యాయనీ, మడకశిర (100 పనులు), కదిరి (36 పనులు) నియోజకవర్గాలకు ప్రాధాన్యతనిస్తూ తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పీఎం సూర్య ఘర్ క్రింద జిల్లాలో ఇప్పటివరకు 4,942 మంది నమోదు చేసుకోగా, 1,130 ఇళ్లలో సోలార్ ప్యానెల్స్ ఇన్స్టాలేషన్ పూర్తయ్యిందన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద 2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను కూలీల వేతనం రోజుకు రూ.300గా నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లాలోని 2,46,262 మంది రైతులకు పీఎం కిసాన్ క్రింద రూ.147.76 కోట్ల నగదు బదిలీ చేసి నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందనీ, 202526 నాటికి 7,055 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో ఈపథకా లను గడువు లోగా పూర్తి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం లో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి,సిపిఓ విజయ్ కుమార్,డిఎమ్‌హెచ్ఓ ఫైరోజా బేగం, డిసిహెచ్ఎస్ మధుసూదన్,ఫిషరీష్ ఎడి చంద్ర శేఖర్ రెడ్డి,ఉద్యానవన అధికారి చంద్ర శేఖర్ రావు,డిఎఓ కృష్ణయ్య, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు ,డిడబ్ల్యుఎంఏ పిడి విజయేంద్ర ప్రసాద్, ఏ పి ఎస్ పి డి సి ఎల్ ఎస్ ఈ మోసెస్, మెప్మా పిడి నాగరాజు ,ఐ పిఆర్ ఎడి భరత్ కుమార్ ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ బ్యాంకులో కాంపోనెంట్స్ లైసెన్స్ జారీ

## ఎమ్మెల్యే చొరవతో అత్యవసర వైద్య సేవలు



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్లు



ప్లేట్ లెట్ యంత్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

హిందూపురం ఏప్రిల్ 10 ప్రభాతవార్త

స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు లో రక్త నమూనాలకు ఇక్కడే భాగాలు గా చేసి అత్యవసర సమయంలో రోగులకు వైద్య సేవలు అందించే నూతన సదుపాయం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. కేంద్ర ఆరోగ్య శాఖ డైరెక్టరేట్ జనరల్ లైసెన్స్ మంజూరు చేయడంతో శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని బ్లడ్ బ్యాంకులో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెంట్ డాక్టర్ జనార్ధన్, ఎమ్మెల్యే పిఏలు వీరయ్య, బాలాజీ, మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ కుమార్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, ఆర్ఎంఓ ప్రసాద్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో బ్లడ్ కాంపో నెంట్స్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని చెప్పారు. దాతలు నుంచి సేకరించిన రక్తంలో ప్లేట్లెట్లు, ఎర్ర రక్త కణాలు, ప్లాస్మా లను వేరు చేసి వాటిని భద్రపరిచే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఇప్పటిదాకా ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్లేట్లెట్లు పూర్తిగా పడిపోవడం, ఎర్ర రక్త కణాలు మొదలగు సమస్య ఉండడం జరిగితే వెంటనే బెంగళూరు లేదా అనంతపురంకు రెఫర్ చేయాల్సి ఉండేదని చెప్పారు. ఇకనుంచి స్థానిక ఆసుపత్రిలోనే వీటిని అత్యవసర రోగులకు అం దించే సౌలభ్యం వచ్చింద న్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ ఆధునిక యంత్రాలను పంపించిందని ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలో హిందూపురానికి ఈ పరికరాలను కొన్ని నెలల కిందట వచ్చాయని, వీటి విలువ కోటి రూపాయలు ఉంటుందని చెప్పారు. బ్లడ్ బ్యాంకులో ఉన్న సదుపాయాలు మొదలగునవి గుర్తించిన కేంద్ర ఆరోగ్య శాఖ లైసెన్స్ జారీ చేసిందని వెల్లడించారు. ఎమ్మెల్యే కృషితో ఇది వెంటనే సాధ్యమైందని అన్నారు. మైనస్ 40 డిగ్రీల సెల్సియస్ ఫ్రిజ్ లో పెడితే ఏడాది పాటు ప్లేట్ లెట్లను భద్రపరచవచ్చని, మైనస్ 80 డిగ్రీల సెల్సియస్ ఫ్రిజ్ లో పెడితే ఐదేళ్లపాటు ప్లేట్లెట్లను నిక్షిప్తం చేయవచ్చని డాక్టర్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో రోగులకు వీటిని వెంటనే అందించవచ్చని అన్నారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాఘవేంద్ర, సీనియర్ నాయకులు ఎస్ ఎస్ అమర్నాథ్, డైమండ్ బాబా, యుగంధర్, భార్గవ్, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

# చమురు కోసమే ఇరాన్ పై అమెరికా దాడులుబి వి రాఘవులు - సిపిఎం కేంద్ర పోలీట్ బ్యూరో సభ్యులు



ప్రసంగిస్తున్న బివి రాఘవులు

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చమురు కోసమే భీకర దాడులకు పాల్పడుతున్నాయని యుద్ధం పై ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడి ఖండించాలని సిపిఎం కేంద్ర పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయి ఆరామంలో ఆ పార్టీ నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాలు మూడవరోజు ముగిసాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన "ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం భారతదేశంపై ప్రభావంమోడీ ప్రభుత్వ విధానం" పై జరిగిన సదస్సులో ముఖ్య వక్తగా బీవీ రాఘవులు ప్రసంగించారు. ఇరాన్ కు అనుబాంబు తయారు చేసే సామర్థం లేదన్నారు. దాన్ని బూచిగా చూపి చమురు కేంద్రాల స్వాధీనమే లక్ష్యంగా అమెరికా ఈ దాడులకు పాల్పడుతు ందన్నారు. యుద్ధంలో ఇరాన్ అతలాకుతలం అయితే దాని ప్రభావం ప్రపంచ దేశాలపై పడుతుందన్నారు. మనదేశంలో గ్యాస్ కొరతతో కట్టెల పొయ్యి పై వంట చేసుకునే దుస్థితి నెలకొందన్నారు. అన్ని వస్తువుల ధరలు పెరిగాయని, హోటల్లు, చిన్న వ్యాపారులు ఉపాధి కోల్పోతున్నా రన్నారు. రాయలసీమలో పం డే అరటి, బొప్పాయ, మొక్క జొన్న ఎగుమతులు లేక ధరలు పడిపోయాయని రైతు లు ఇబ్బంది పడుతున్నా రన్నారు. శతాబ్దాలుగా మనకు ఇరాన్ సమరు సరఫరా చేస్తోందని,140 కోట్ల జనాభా కలిగిన భారత్ బ్రిక్ దేశాలకు నాయకత్వం వహిస్తున్న నరేంద్ర మోడీ యుద్ధం పై కనీసం ఖండిం చలేదన్నారు.ఈ మూడు రోజులు ప్రపంచ, దేశ, రాష్ట్ర రాజకీయాలపై చర్చించామని పాలు తీర్మానాలు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరసింహులు,శ్రీనివాసులు, పెద్దన్న, లక్ష్మీనారాయణ, దిల్షాద్ బి, పైపల్లి గంగాధర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఎస్ఆర్ఎఫ్ఎంటిటిఐ సందర్శన



అధికారులతో కలిసి ఆధునిక వ్యవసాయ యంత్రాలపై పరిశీలన, చర్చలు నిర్వహించిన దృశ్యం.

గార్లదిన్నె,ఏప్రిల్ 10,ప్రభాతవార్త :

అనంతపురం జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ ఓ. ఆనంద్, ఐఏఎస్ శుక్రవారం గార్లదిన్నె మండలం ట్రాక్టర్ నగర్‌లో ఉన్న దక్షిణ ప్రాంత ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇన్స్టిట్యూట్ ను సందర్శించారు. ప్రధాన్ మంత్రి ధన్‌ధాన్య కృషి యోజన కింద ఎంపికైన ఆశావహ వ్యవసాయ జిల్లాల సమీక్షలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్,దక్షిణ ప్రాంత ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా. పి. పి. రావు మరియు అధికారులతో సమావేశమై, సంస్థలోని మౌలిక సదుపాయాలు, ట్రైనింగ్ క్లాస్‌రూములు, ల్యాబొరేటరీలు, డ్రోన్ ల్యాబ్, ఇంజిన్ టెస్ట్ ల్యాబ్, ప్లాంట్ ప్రొటెక్షన్ టెస్ట్ ల్యాబ్ తదితరాలను పరిశీలించారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలు అయిన ట్రాక్టర్ ఆపరేటెడ్ ఏరో బ్లాస్ట్ స్ప్రేయర్, బూమ్ టైప్ స్ప్రేయర్ వంటి పరికరాల ప్రదర్శనను వీక్షించారు. అలాగే మహారాష్ట్రకు చెందిన ట్రైనీలు మరియు సమీప గ్రామాల రైతులతో కలెక్టర్ ముచ్చటించి, వారి అనుభవాలను తెలుసుకుని శుభాకాం క్షలు తెలిపారు.డైరెక్టర్ డా. పి. పి. రావు సంస్థ కార్యకలాపాలు, సాధించిన విజ యాలు, రైతులకు మరియు ఇతర భాగస్వాములకు అందిస్తున్న శిక్షణ, ప్రదర్శన కార్యక్రమాలను వివరించారు. ఆర్ పి టి ఓ ల్యాబ్, ప్లాంట్ ప్రొటెక్షన్ టెస్ట్ ల్యాబ్, ఎలక్ట్రిక్/బ్యాటరీ టెస్ట్ ల్యాబ్ వంటి పూర్తి అయిన పనులతో పాటు హైటెక్ క్లాస్‌రూములు, బాలురు బాలికల హాస్టళ్లు, ఆడిటోరియం నిర్మాణ పనుల పురోగతిని కూడా వివరించా రు.ఈ సందర్భం గా కలెక్టర్ ఓ. ఆనంద్, డా. పి. పి. రావు నాయకత్వాన్ని ప్రశం సిస్తూ, ఎస్ఆర్ఎఫ్ఎంటిటిఐ గార్లదిన్నె సంస్థ శిక్షణ, ప్రదంర్శన, పరీక్షా సేవలలో ప్రత్యేక స్థానం సంపాది ంచిందని పేర్కొన్నారు. వ్యవసా య యం త్రీకరణలో ఈ సంస్థ నిపుణ తతో రైతులు మరియు నిరుద్యోగ యువ తకు ఎంతో ఉపయో గపడు తోందని తెలి పారు. చివరిగా, సంస్థ డైరెక్టర్ సిబ్బందిని అభినందిస్తూ, ఇలాంటి సేవలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# జగన్ మానసిక స్థితికి నిదర్శనమే మావిగన్

## - మాజీ సీఎం మానసిక స్థితిపై పవర్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన ఎమ్మెల్యే కందికుంట



జగన్ మానసిక స్థితిపై పవర్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

జగన్ మానసిక స్థితికి నిదర్శనమే మావిగన్ అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై ధ్వజమెత్తారు. శుక్రవారం వైసిపి అధినేత జగన్ మానసిక స్థితిపై పవర్‌ప్రజంటేషన్ ద్వారా స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో మీడియా ద్వారా శుక్రవారం ప్రజలకు చూపించారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. గతంలో అమరావతిని వ్యతిరేకించి మూడు రాజధానులంటూ ప్రజలను మభ్య పెట్టారన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతిని ఆమోదిస్తూ లోక్ సభలో అన్ని పార్టీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపితే.. వైసిపి మాత్రమే వ్యతిరేకిం చిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోసారి రాష్ట్ర రాజధాని లేకుండా చేసేందుకు జగన్ మావిగన్ అంటూ కొత్త నినాదంతో తెరమీదకు తీసుకొచ్చి ప్రజలు మభ్య పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. మాజీ సీఎం జగన్ మానసిక స్థితిపై చైతన్య పర్చాలన్నదే దీని ఉద్దేశ్యం అన్నారు. మావిగన్ మామయ్య పాదయాత్ర చేసి సినిమా చూపిస్తామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారంటే మావిగన్ పార్టీ నాయకులు మూతులు తుడుచుకుంటున్నారన్నారు. అధికారంలోకి వస్తే మీ అంతు చూస్తామని హెచ్చరిస్తున్నారని, అది సరైన పద్దతి కాదన్నారు. అధికారంలో ఉన్న పార్టీలు అలాగే ఆలోచన చేస్తే మీ పరిస్థితి ఏమిటో ఒకసారి గుర్తించుకోవాలన్నారు. సొంత చెల్లికి న్యాయం చేయలేని జగన్ మహిళల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. అమరావతిలో మహిళలు ఉద్యమాలు చేస్తే వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన ఘనత మీకే దక్కుతుందన్నారు. డ్రోన్ కెమెరాలతో వారి విజువల్స్‌ను తీయించిన ఘనత మీకే దక్కిందన్నారు. ఒకసారి అవకాశం ఇవ్వండంటూ ప్రాదేయ పడి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత నీ నిజస్వరూపం బయట పడిందని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఉల్లిపాయలు, ఉల్లిగడ్డకు తేడా తెలియని వైసిపి అధినేత జగన్ అధికార పార్టీపై అపద్దాలు, ఆరోపణలు చేయడంలో ఆరి తేరారని విమర్శించారు. జగన్ ప్రకటించిన మావిగన్‌పై సొంత పార్టీ నేతలే అయోమయంలో పడ్డారన్నారు. జగన్ మానసిక స్థితి గురించి ప్రజలు అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# మున్సిపల్ జేపవో పై కలెక్టర్ ఆగ్రహం

పుట్టపర్తి ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో జేఏవోగా నిధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు పై జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని జరిగిన అభివృద్ధి పనులను రికార్డు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ తో పాటు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారిని హెచ్చరించినప్పటికీ నిర్లక్ష్యం వహించడంతో జేఏవో శ్రీనివాసులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రెండు రోజుల క్రితం మున్సిపల్ ప్రత్యేక అధికారిని అయిన పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ తో పాటు ఎమ్మెల్యే సింధూర రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తేదారులకు చెల్లించవలసిన బిల్లులపై సంబంధిత అధికారి శ్రీనివాసులకు పలు ఆదేశాలు జారీ చేసినప్పటికీ వారి ఆదేశాలను ఉల్లంఘించడంతో పాటు కలెక్టర్ ఆదేశాలు సైతం పట్టించుకోకపోవడంతో సదరు అధికారి పై శాఖపరమైన చర్యలు తీసుకోనునున్నట్లు సమాచారం. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ ను వివరణ కోరగా జేఏవో పై కలెక్టర్ ఆగ్రహం చేసిన విషయం వాస్తవమేనని, సదరు అధికారిని ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ మౌఖిక ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

# కూటమి ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యానికి పెద్ద పీట

## - అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట



అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

కూటమి పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు గదులు (రూసా 2.0) స్కీం కింద) నిర్మించిన అదనపు గదులను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.స్మిత, ఎస్టీ, ఎస్ఎన్ డిగ్రీ కళాశాల సిబ్బంది, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికల్లో ముళ్లపొదలు, చెత్తదిబ్బలు తొలగించాలి



శ్మశానవాటిక ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్ జస్వంత రావు

అనంతపురం ఏప్రిల్10 ప్రభాతవార్త

నగరంలోని స్మశాన వాటికల్లో ముళ్లపొదలను, చెత్తదిబ్బలను సత్వరం తొలగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు మంచినీరు, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు వంటి మౌళిక సౌకర్యాలు కల్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జస్వంత రావు ఆదేశించారు. శుక్రవారం ఆయన సాధారణ పారిశుద్ధ్య పర్యవేక్షణలో భాగంగా నవదోయ కాలనీ సమీపంలో వున్న స్మశనవాటికను సందర్శించి మరగుదొడ్ల నిర్మాణాల కోసం అంచన వేసి టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతర కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ స్పెషలాఫీసర్ ఆదేశాల మేరకు చెత్త సేకరణ, తరలింపు ప్రక్రియను పూర్తిస్థాయిలో వుండాలని, సుందరీకరణలో భాగంగా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వ్యాపార, నివాస సముదాయల భాగస్వామ్యంతో సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణ వుండేలా చూడాలని సంబంధిత పారిశుద్ధ్య పర్యవేక్షణాధి కారులకు సూచించారు. అనంతరం బళ్లారి బైపాస్, కళ్యాణదుర్గం బైపాస్, ఫ్లైఓవర్ బ్రిడ్జిల కింద భాగాన పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించి, బళ్లారి రోడ్డులో వున్న అన్నాక్యాంటీన్ సందర్శించి ఆహార నాణ్యత, పరిసరప్రాంతం పరిశుభ్రతను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆరోగ్య అధికారి బి.ఎల్.నరసింహాతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎప్పుడో నిలిచిపోయిన పనులను చంద్రబాబు ఎలా ఆపగలరు?

## పనులను ఆపేసిన మీ జగన్ను నిలదీయండి - వైకాపా నేతలపై ప్రభుత్వ విప్ కాలవ ధ్వజం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ

రాయదుర్గం ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఐదేళ్ల వైకాపా పాలనలో రాయలసీమ ప్రాజెక్టుల గురించి అటు అసెంబ్లీలో, ఇటు పార్టీ సమావేశాల్లో ఏనాడైనా ప్రస్తావించారా? పనులు ఆపివేసిన మీ నాయకుడిని నిలదీశారా..? అని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సీమ వైసీపీ నాయకులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ముందు మూగనోము వహించిన ఆపార్టీ వారికి నేడు రాయలసీమ ప్రయోజనాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వైకాపా నేతలపై విరుచుకపడ్డారు. సీమ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది ఎవరు? 2019లో అధికారంలోకి రాగానే హంద్రీనీవా ప్రాజెక్ట్ పనులను అర్థాంతరంగా ఆపివేసి... సీమ ప్రయోజనా లను కాలరాచింది మీరు కాదా..? అని నిలదీశారు. హంద్రీనీవా ప్రధాన ప్రాజెక్టుతో పాటు జీడిపల్లిపేరూరు, జీడిపల్లిభైరవాని తిప్ప, 36వ ప్యాకేజీ, ఉరవకొండ సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టులను ఎందుకు ఆపివేస్తున్నారని ఐదేళ్ల పాలనలో మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ఏనాడైనా ప్రశ్నించారా అని నిలదీశారు. ఐదేళ్లు రాయలసీమ భవిష్యత్తుకు సమాధి కట్టిన వారు, తడిగుడ్డతో గొంతు కోసిన కసాయి మూకలు నేడు మొసలి కన్నీరు కారుస్తున్నాయని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేక జగన్‌కు బానిసలుగా బతికిన వారు నేడు ప్రాజెక్టుల గురించి మాట్లాడితే "దయ్యాలు వేదాలు వల్లించినట్లు" ఉందని దుయ్యబట్టారు. ఎప్పుడో నిలిచిపోయిన ప్రాజెక్టులపై తప్పుడు ప్రచారం: జాతీయ హరిత ట్రిబ్యునల్ అనుమతించక 2021లోనే ఆగిపోయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలా ఆపగలుగుతారని ప్రశ్నించారు. మాట్లాడే ముందు ఏం చెబుతున్నారో కనీస అవగాహన ఉందా అని నిలదీశారు. "రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రారంభమే చేయ లేదని, కేవలం డి.పి.ఆర్ తయారీ, ప్రాథమిక ఏర్పాట్ల దశలోనే ఉన్నాయని" ఆనాడు జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు వివరణ ఇచ్చింది మీ పార్టీ ప్రభుత్వం కాదా..? అని ప్రశ్నించారు. వాస్తవానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా నేరుగా అనంతపురానికి చేకూరే లబ్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సీమ పేరుతో వేల కోట్లు దోచుకో వడానికే ఈ ప్రాజెక్టును రూపొందించారని ఆరోపించారు. 2021లో ఆగిపో యిన పనులను నేడు చంద్ర బాబు ఆపేశారంటూ కాకమ్మ కథలతో, కల్లిబొల్లి మాటలతో సీమ ప్రజలను మరోసారి మోసగిం చేందుకు వైకాపా నేతలు రౌండ్ టేబుల్ సమావేశాల ముసుగులో కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నిధుల ఖర్చులో వ్యత్యాసం: టీడీపీ ఐదేళ్ల పాలనలో రూ. 12 వేల కోట్లు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మొదటి రెండు ఏళ్లలో రూ. 8 వేల కోట్లు కలిపి దాదాపు రూ. 20 వేల కోట్లు సీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేసిన ఘ నత తమదేనన్నారు. కానీ, ఐదేళ్ల వైకాపా పాలనలో ఖర్చు పెట్టింది కేవలం రూ. 2,100 కోట్లు మాత్రమేనని వివరించారు. దీన్ని బట్టి రాయలసీమ ప్రాజెక్టుల పట్ల ఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందో ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే బురదజల్లు తున్నారు: చంద్రబా బు నాయకత్వంలోని కూటమి పాలనలో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తుండటంతో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందన్నారు. దీన్ని ఓర్చుకోలేని సీమ వైకాపా నేతలు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలన్న ఉద్దేశంతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నాడు వైకాపా సహకారంతోనే కేంద్రంలో అనేక బిల్లులు పాసయ్యాయని, వారికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఎందుకు అనుమతులు తెచ్చుకోలేక పోయారో ప్రజలు ఆలోచించాలన్నారు. రాజధాని విషయంలో ఐదేళ్లు మాయ మాటలతో మభ్యపెట్టిన జగన్, నేడు అమరావతి అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల్లో రోజురోజుకూ పడిపోతున్న వైసీపీ గ్రాఫ్ చూసి ఏమి చేయాలో అర్థం కాని స్థితిలో వైకాపా నేతలు ఉన్నారని, తప్పుడు మాటలు మాట్లాడి ఉన్న గౌరవాన్ని పోగొట్టుకోవద్దని కాలవ హితవు పలికారు.